
ఓం

శుభమస్తు అవిఘ్నమస్తు

# శ్రీ సత్యవ్రతము

అను

# శ్రీసత్యనారాయణస్వామి వ్రతము




రచన :

**అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు**
M.Tech.




## శ్రీసత్యనారాయణస్వామివ్రతము


మొదటి ప్రచురణ

అక్టోబర్ 2008

రచన

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech.

వెల : అమూల్యం

ప్రతులకు :

ప్లాట్ నెం. 5, ప్లాట్ నెం.61, సిద్ధార్థ నగర్,

హైదరాబాద్ - 38. ఫోన్ : 040-23814379

డి.టి.పి. & ప్రింటింగ్ :

కె. మురళీ కృష్ణ

9848515109




## ముందుమాట

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనంధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయేత్.

అనాదిగా మానవుడు తన మనుగడ గురించే గాక సంఘం మనుగడ గురించి ఆలోచిస్తూనే ఉన్నాడు. కట్టుబాట్లతో జీవించటానికి న్యాయవ్యవస్థ నేర్పరచాడు. విద్యాలయాల వల్ల ధర్మ వ్యవస్థ అందరికీ తెలిసేట్లు చేశాడు. సంఘం, నాగరిక వ్యవస్థల నేర్పరచాడు. సృష్టి స్థితి లయాలకు తను కారణం కాదని పురుషోత్తముడైన భగవానుడే కారణం అని తెలుసుకున్నాడు.

ఆ సర్వాంతర్యామిని తనకు తెలిసిన భౌతిక తెలివి తేటలతో గ్రహించలేనని ఆ భగవంతుడిపై ధ్యాస ఉంచి, సన్మార్గంలో జీవిస్తూ ఆయన కరుణపొందిన వారికి మాత్రమే ఆయన అనుభవం కలుగుతుందని, ఆ



పరమాత్మని సంతోష పరచాలంటే ధర్మమార్గంలో నడవాలని గ్రహించాడు. ధర్మానికి వెన్నెముక సత్యం అని తెలిసి సత్యవచన బద్ధుడయ్యాడు.

ధర్మదేవత గోవురూపంలో కృతయుగంలో నాలుగు పాదాలపైన, త్రేతాయుగంలో మూడు కాళ్ళపైన, ద్వాపర యుగంలో రెండుకాళ్ళపైన, ప్రస్తుత కలియుగంలో ఒంటికాలిపై నిలిచి (తోస్తేపడిపోయేలా) ఉందని నమ్మాడు. ధర్మానికి పట్టిన అవస్థ, సత్యానికి కూడా మరొకలా పట్టింది. పవిత్రమైన న్యాయ స్థానాల్లో 'తెలివి' గల వాళ్ళు దేవునియెదుట ప్రమాణం చేసి నిజమే చెప్తా(ను)నూ, అబద్ధం చెప్ప(ను)నూ అని ఉచ్ఛారణ బేధంతో అబద్ధమే చెప్తున్నారు. నోటిమాటే ప్రమాణంగా డబ్బు అప్పుతీసుకునే రోజులు పోయి ప్రామిసరీ నోట్లు సాక్షి సంతకాలు వచ్చేశాయి. అవకాశం దొరికితే అవసరమైతే రాజే అబద్ధమాడే దశ వచ్చింది.

సత్యనారాయణ స్వామివ్రతం అంటే సత్యం నిలబెట్టే వ్రతం అని ఈ వ్రతకథలు చెప్పే సత్యం గ్రహించలేక, సత్యనారాయణ వ్రతం అంటే ఆడంబరాలు, విందులు, వీడియోలు అనుకునే దశకి వచ్చాం. ఏది ఏమయినా ఒకమాట సత్యం. సత్యస్వరూపుడైన నారాయణునికి అసత్యం కోపం తెప్పిస్తుంది. ఈ వ్రతకథలలో మనం ఆ స్వామికి గల సత్యప్రియత్వం తేలికగా తెలుసుకుంటాం.

మాట్లాడితే అబద్ధం ఆడాల్సివచ్చేవాళ్ళు వారానికి ఒకరోజైనా మౌనవ్రతం పాటిస్తే మంచిదేమో అనిపిస్తుంది. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతకథ వింటుంటే స్వామి నిరంకుశుడు అనిపిస్తుంది. ఆ అభిప్రాయం తప్పు. కఠినంగా లేని రాజు పాలనలో ధర్మం నిలువదు. సత్యం లేనిచోట ధర్మం నశించి తీరుతుంది. అందుకని సత్యం నిలబెట్టటానికి కఠినత తప్పదు. కాని కఠినుడనిపించే ఆ స్వామి తన భక్తులకి ఎన్ని అవకాశాలిచ్చాడో చూడండి.

ఇకపోతే సత్యనారాయణ స్వామివ్రతం చూడటానికి వెళ్ళి, కథ వినకుండా తీర్థప్రసాదాలు తీసుకోకుండా



వచ్చేసేవారుండరు. అందువల్ల ఈవ్రతకథ తెలియని వాళ్ళుండరు. మరి నువ్వు కొత్తగా చెప్పేదేముంది అనకండి. పద్యకవిత్వంపై నాకుండే మక్కువ అపారం. చాలా రోజులనుంచి దండకం ఏదన్నా వ్రాయాలి అని 'యావ'గా ఉంది. దండకానికి కూడ ఛందస్సు నియమాలుంటాయని తెలుసుగాని వివరాలు తెలియవు. భగవంతుడికోసం ఏదైనా చేయాలని బలమైన కోరిక ఉంటే, ఆయననే నమ్మి మన ప్రయత్నాలు మనం చేసుకుంటూపోతే ఆయనే దారిచూపిస్తాడు. ఇదిసత్యం. సత్సంకల్పం నెరవేర్చే దైవం సత్యనారాయణుడు. ఒకరోజున ఒకపుస్తకాల షాప్‌లో నాకు కావలసిన పుస్తకం దొరికింది. నా కోరిక నెరవేరింది.

భక్తి స్తోత్రానికి వాడబడే ఈ దండకంలో 'త' గణం దండలాగా సాగుతూనే ఉంటుంది. చిట్టచివరి అక్షరం మాత్రం 'గురువు' వుండాలి. ప్రాస, యతి నియమాలు లేవు. శ్రీకారంతో ప్రారంభిస్తె మంచిది(నియమంలేదు) 'త' గణం గురువు గురువు లఘువు కాబట్టి చదివేటప్పుడు రాగం తేలికగా మార్చవచ్చు. చదువుతుంటే మీకే



తెలుస్తుంది. శ్రీసత్యనారాయణస్వామి వ్రతకథ అంతా (5 అధ్యాయములు) 5 దండకాలుగా చెప్పగలగటం ఆ నారాయణుని కృప గాక ఇంకేమీ కాదు. నవగ్రహపూజ సర్వదేవతా పూజ సంకల్పం మొదలైనవి తేలికగా చెప్పాలని నా ఆరాటం. అంతేకాని సత్సాంప్రదాయాన్ని కించ పరచటం కాదు. పురోహితుని సాయంతో పూజలు చేసి ఆయన చెప్పిన సంస్కృత పదాలు అప సవ్యంగా పలికి, 'మమ' అనుకోమంటే 'మామా' అనుకుని మనమే చేశామనుకోవడం మీ బదులు నేను భోజనం చేసి మిమ్మల్ని 'బ్రేవ్' మని త్రేన్చమనడం లాంటిది. ఆలోచించండి. ఆహార, నిద్రా, భయ, మైధునాలు ఎవరివి వారికే కదా. మరి మోక్షంకూడా అంతే.

భగవంతుని కృప కలగాలంటే 'మమ' అనుకుంటే సరిపోదు. 'మన' అనుకోవాలి. అదీ త్రికరణ శుద్ధిగా అనుకోవాలి. దానికి ప్రయత్నం చేస్తూనే ఉండాలి. అదే సరియైన మార్గం. సత్యంవద. సచ్‌బోలో. నిజం మాత్రమే చెప్పు. **TELL TRUTH, NOTHING BUT TRUTH** అది



ఎంతో కష్టం. కానీ అదే 'సత్యవ్రత'మంటే.

**గమనిక :** శ్రీసత్యనారాయణ స్వామి వ్రతంలో, స్వామి చిత్రపటమును ఒకపీటపై పరచిన బియ్యంపై ఉంచి, పీటను పసుపు కుంకుమలతో అలంకరించి, అట్లే అలంకరించిన కలశ స్థాపనచేసి, గోధుమ రవ్వ పంచదార కలిపిన ప్రసాదము పంచామృతములు (తేనె, కొబ్బరినీళ్ళు, పాలు, పెరుగు, మంచినీరు) కలిపిన తీర్థము టెంకాయ చిప్పలు, పిండివంటకములతో శ్రీసత్యనారాయణ స్వామికి నివేదన చేసి, పూజ అనంతరం తీర్థప్రసాదములు స్వీకరించి కలశమును కదిపి పూజ ముగింతురు. ఈ 'తతంగం' చేయటానికి తగిన పురోహితులు కావలసి ఉంటుంది.

అయితే పురోహితులు దొరకడం కుదరక, సామాగ్రి అమర్చుకోలేని సామాన్యులు ఈవ్రతం చేయాలంటే ఎలా అనే ఆలోచనతో ఈ రచన చేశాను. ఈ సంప్రదాయం వద్దని నా ఆలోచన కాదు. చిత్తశుద్ధి, నారాయణునిపై భక్తి ముఖ్యం.

శ్రీసత్యనారాయణస్వామి కృపాసిద్ధిరస్తు.

## ప్రార్థన

కం॥ శ్రీసత్యదేవు వ్రతకథ
ఆసక్తితొ చెప్పుచుంటినయ్యా! వినుడీ
ఏసరిలేనగు రీతిని
చేసితి దండకము వోలె శ్రీహరి దయచే.

## శ్రీగణపతి స్తవము

ఉ॥
మూషిక వాహనుం డతడు ముద్దుల బిడ్డడు అమ్మగారికిన్
వేషము నవ్వుదెచ్చునట వేల్పుల వేల్పట సర్వమీజగత్
పోషకుడైన మ్రొక్కునట పోవలెనన్నచొ విఘ్నమెల్ల శ్రీ
భూషితుగొల్తునేనిపుడు పూజలు చేతును ముందుముందుగా



## నవగ్రహ స్తోత్రము

సీ॥ సూర్యుడు ఆద్యుండు సుఖకరుండవనికి
చంద్రుండు తానిచ్చు చల్లదనము
బుధగ్రహంబాతని పుత్రుండు శ్రేష్ఠుడు
గురుడు బృహస్పతి గొప్పజ్ఞాని
శుక్రుండు అసురుల 'చుట్టమై' బోధించె
కుజుడును గ్రహముల గూర్చు శుభము
తైలాభిషేకాన ఆ శనీశ్వరుగొల్తు
రాహు కేతుల గొల్తు నహరహంబు

తే॥ ప్రార్థనలు జేతు నవగ్రహబలిమి నెంచి
భక్తి మ్రొక్కెద రక్షించ పావనులను
వారె తప్పించు గ్రహచార బాధనుండి
క్షమను వేడెద తప్పులు కాయ నేడు.



## దిక్పాలకుల స్తుతి

సీ॥ ప్రాక్దిశ నేలెడి పాకారి భజియింతు
పశ్చిమంబేలెడి వరుణు గొలుతు
దక్షిణంబేలెడి దండధరుని గొల్తు
ఉత్తరాధిపుడు కుబేరు గొలుతు
ఆగ్నేయ దిక్పతి అగ్నిదేవుని మ్రొక్కి
నైరృతిన్ నిర్‌ఋతి నేడు గొల్తు
వాయువ్య దిక్పతి వాయుదేవుని వేడి
ఈశాన్య దిక్పాలు డీశుగొల్తు

తే॥ నేను నిలిచిన పృథ్విని నియతి గొలుతు
గగనసదృశు ప్రార్థింతు గగన దిశను
సర్వదిక్పాలకుల పూజ జరుపనెంచి
దీని పఠియించు చుంటిని దిక్కువారె.



## ఇష్టదేవతా ప్రార్థన

ఉ॥
అద్రిజ ప్రాణవల్లభుని ఆ హరు గూడగ భక్తివేడెదన్
భద్రమొసంగి మానవుల బాధలు దీర్పగ పెంపుజేయగా
భద్రగిరీంద్రు వేడెదను వారిజనేత్రుడు రామచంద్రునిన్
అద్రిజమొక్కువాని, సతి ఆ మహిపుత్రిక సీతతోడుతన్.

ఉ॥
అన్నవరంబునన్ వెలసి అందరి బ్రోచెడి సత్యదేవునిన్
అన్నులమిన్న సత్యవతి నక్కున జేర్చెడి ఆప్రభున్మదిన్
మిన్నగ నెంచి వేడెదను మేలొనరించగ నాకు ఈ కృతిన్
ఎన్నికయైన రీతిగొని ఇవ్విధి జెప్పగ దండకంబుగా

సీ॥ ఏ వ్రతంబులు చేసె ఇటురార ముద్దీయ
తండ్రీ! అనన్ తొల్లి దశరథుండు
ఏ నోమునోచెనో యెలనాగ వైదేహి
నీ అనురాగంబు నెనరు బొంద
ఏ పూజ జేసెనో హితవుగా మారుతి
కన్నీరు తుడవంగ కౌగిలించ
ఏదానమిచ్చెనో ఇష్టుడై నడయాడె
ఆ విభీషణుండు అసురుడయ్యు

తే॥ గుహుడు ఏమిచ్చె కాల్బట్టి కొలిచెనట్లు
ఉడుత ఏమిచ్చె నీప్రేమ కడుగడించ
కాకి ఏమిచ్చె నువుగొట్ట కరుణవీడి
ఏమి కాకుంటి ఇటులైతి రామచంద్ర!



## అంకితం



శా॥ వచ్చేటప్పుడు వెంటతేరు తమతో
బంగారమున్ రత్నముల్
చచ్చేటప్పుడు కొంచుబోరు అటులే
సాధించి పుల్లైననున్
మెచ్చే తీరున ఉండు, చాలు, కలుగున్
మేలైన ఆ సద్గతుల్
ఇచ్చేవాడగు సత్యదేవుకిది నే
నిత్తున్ కదా అంకితం.



## సంకల్పం

**ఓం విఘ్నాధిపతయే నమః**

అనంత విశ్వమున సౌరమండలంలోని భూగోళమనే ఈ వసుంధరలోని ఆసియా ఖండమునగల భారతదేశములోని ......... రాష్ట్రమున........... జిల్లాలోని........ మండలం యందలి.............. పట్టణ/నగర/గ్రామమున నివసించు............ గోత్రమున............. వారి ఇంట జన్మించి శ్రీ..................... అను పేరుగల నేను శ్రీమతి.............. అను నా ధర్మపత్నితోనూ, మా సంతానము, వారి కుటుంబములు, బంధుమిత్ర పరివారముతో, క్రీ.శ.............. సంవత్సర............ మాసమున........... దినమున........ గంటల.... నిమిషములకు నా స్వగృహమున, (వసతి గృహమున) శుభఘడియల సుముహూర్తమున, సర్వదేవతల, నారాధించి వారి ప్రీతికై శ్రీసత్యనారాయణస్వామివారి వ్రతములు చేసెదను గాక. ఈ నా సత్సంకల్పము నాచరించుటకు, దాని మంచి ఫలితమునంది నాకు జగత్తునకు కళ్యాణములు శుభములు జరుగుటకు, భగవంతుడు అనుకూలించు గాక.



## అంగపూజా

1. ఓం కేశవాయ నమః పాదౌ పూజయామి
2. ఓం గోవిందాయ నమః గుల్ఫౌ పూజయామి
3. ఓం అనఘాయ నమః జానునీ పూజయామి
4. ఓం ఇందిరాపతయే నమః జంఘే పూజయామి
5. ఓం జనార్ధనాయ నమః ఊరూ పూజయామి
6. ఓం విష్టర శ్రవసే నమః కటిం పూజయామి
7. ఓం కుక్షిస్థాఖిలభువనాయ నమః
ఉదరం పూజయామి
8. ఓం లక్ష్మీవక్షస్థలాలయాయ నమః
హృదయం పూజయామి
9. ఓం శంఖచక్రగదా శార్ఙ్గపాణయే నమః
బాహూన్ పూజయామి

10. ఓం కంబుకంఠాయ నమః కంఠం పూజయామి

11. ఓం కుందకుట్మలదంతాయ నమః
దంతాన్పూజయామి

12. ఓం పూర్ణేందు నిభ వక్త్రాయ నమః
వక్త్రం పూజయామి

13. ఓం నాసాగ్రమౌక్తికాయ నమః
నాసికాం పూజయామి

14. ఓం సూర్యచంద్రాగ్ని ధారిణే నమః
నేత్రాణి పూజయామి

15. ఓం సహస్రశిరసే నమః శిరః పూజయామి

16. ఓం శ్రీసత్యనారాయణస్వామినే నమః
ఓం సర్వాణ్యంగాని పూజయామి



## అష్టోత్తరశతనామపూజా

ఓం నారాయణాయ నమః
ఓ నరాయ
ఓ శౌరయే
ఓం చక్రపాణయే
ఓం జనార్దనాయ
ఓం వాసుదేవాయ
ఓం జగద్యోనయే
ఓం వామనాయ
ఓం జ్ఞానపంజరాయ
ఓం శ్రీవల్లభాయ
ఓం జగన్నాథాయ
ఓం చతుర్మూర్తయే
ఓం వ్యోమకేశాయ
ఓం హృషీకేశాయ
ఓం శంకరాయ



ఓం గరుడధ్వజాయ
ఓం నారసింహాయ
ఓం మహాదేవాయ
ఓం స్వయంభువే
ఓం పార్థసారథయే నమః
ఓం అచ్యుతాయ
ఓం శంఖపాణయే
ఓం పరంజ్యోతిషే
ఓం ఆత్మజ్యోతిషే
ఓం అచంచలాయ
ఓం శ్రీవత్సాంకాయ
ఓం అఖిలాధారాయ
ఓం సర్వలోకపతయేప్రభవే
ఓం త్రివిక్రమాయ
ఓం త్రిధామ్నే
ఓం కరుణాకరాయ
ఓం సర్వజ్ఞాయ



ఓం సర్వగాయ
ఓం సర్వస్మై
ఓం సర్వేశాయ
ఓం సర్వసాక్షికాయ
ఓం హరయే
ఓం భువనేశ్వరాయ
ఓం శ్రీధరాయ
ఓం దేవకీపుత్రాయ
ఓం హలాయుధాయ నమః
ఓం సహస్రబాహవే
ఓం అవ్యక్తాయ
ఓం సహస్రాక్షాయ
ఓం అక్షరాయ
ఓం క్షరాయ
ఓం గజారిఘ్నాయ
ఓం కేశవాయ
ఓం కేశిమర్దనాయ

ఓం కైటభారయే
ఓం అవిద్యారయే
ఓం కామదాయ
ఓం కమలేక్షణాయ
ఓం హంసశత్రవే
ఓం అధర్మశత్రవే
ఓం కాకుత్స్థాయ
ఓం ఖగవాహనాయ
ఓం నీలాంబుదద్యుతయే
ఓం శార్ఙ్గిణే
ఓం హరయే
ఓం శేషాయ
ఓం పీతవాససే నమః
ఓం గుహాశ్రయాయ
ఓం వేదగర్భాయ
ఓం విభవే
ఓం విష్ణవే



ఓం శ్రీమతే
ఓం త్రైలోక్యభూషణాయ
ఓం యజ్ఞమూర్తయే
ఓం అమేయాత్మనే
ఓం వరదాయ
ఓం వాసవానుజాయ
ఓం జితేంద్రియాయ
ఓం జితక్రోధాయ
ఓం సమదృష్టయే
ఓం సనాతనాయ
ఓం భక్తప్రియాయ
ఓం జగత్పూజ్యాయ
ఓం పరమాత్మనే
ఓం నిత్యాయ
ఓం నిత్యతృప్తాయ
ఓం నిత్యానందదాయ
ఓం సురాధ్యక్షాయ



ఓం నిర్వికల్పాయ
ఓం నిరంజనాయ
ఓం బ్రహ్మణ్యాయ
ఓం పృథివీనాథాయ
ఓం నిష్కళంకాయ నమః
ఓం నిరాభాసాయ
ఓం నిష్ప్రపంచాయ
ఓం నిరామయాయ
ఓం భక్తవశ్యాయ
ఓం మహోదారాయ
ఓం అసురాంతకాయ
ఓం సర్వలోకానామంతకాయ
ఓం అనంతాయ
ఓం అనంతవిక్రమాయ
ఓం మాయాధారాయ
ఓం నిరాధారాయ
ఓం ధరాధరాయ



ఓం పుణ్యకీర్తయే నమః
ఓం పురాతనాయ
ఓం త్రికాలజ్ఞాయ
ఓం విష్టరశ్రవసే
ఓం చతుర్భుజాయ

శ్రీ సత్యనారాయణస్వామినే నమః నానావిధ పరిమళపుష్పాణి సమర్పయామి

**ముఖ్య గమనిక :**

కథలో ప్రతి అధ్యాయం చదివిన తరువాత కొబ్బరికాయ కొట్టి స్వామికి గంధ పుష్ప ధూప దీపములతో ఆ కొబ్బరి చిప్పలను స్వామికి నైవేద్యం పెట్టాలి. చివరి అధ్యాయం తరువాత వంటకాలతో పాటు పంచామృత తీర్థ ప్రసాదములను మహానైవేద్యం పెట్టాలి.

# శ్రీ సత్యవ్రతము

ఇది సూతమహాముని శౌనికాది మునులకు జెప్పిన శ్రీస్కాంద పురాణములోని రేవాఖండమునందలి శ్రీసత్యనారాయణస్వామి వ్రతకథయొక్క ప్రధమాధ్యాయము ప్రారంభము

ఓం శ్రీ సత్యస్వరూపాయనమః

**దండకము :**

**శ్రీ సత్యనారాయణా! వేదపారాయణా! భక్త చింతామణీ! శిష్టరక్షాప్రియా! మమ్ముబ్రోవంగ ఈ రూపమున్ దాల్చి కాపాడుటేకాదు, దుర్బుద్ధిచే నీకు వాగ్దానమున్ దప్పు వారిన్ విచిత్రంబులౌ రీతులన్నీవు శిక్షించి సద్బుద్ధి దెప్పించి సన్మార్గులన్ జేయుటే కాదు వారిన్ సదా నీవు రక్షించు తావన్న లేశంబబద్ధమ్ము లేదయ్య ఓ భక్తమందార నీ ఆజ్ఞచే నేను ఈ దండకంబున్**



**ఇదే నాదు ఉల్లంబు పన్నీటి స్నానంబులాడంగ ఈరీతి జెప్పంగ నీపుణ్యవే గాక, నాకేది జ్ఞానంబు, ఆ సూతుడానాడు చెప్పంగ, ఆ గాధలన్ నేనిలా వ్రాయుచుంటిన్ అదే దండకంబట్లు, శ్రీసత్యనారాయణున్ జెప్పు గాధౌను, భూలోక సంచారమున్ జేసి ఆ నారదుండీ భువిన్ జుట్టి, వేసారు ఈ మానవుల్ జేయగా తాము పాపాలు కష్టాల కన్నీటి పర్యంతమై దిక్కు కానంగకున్నారు, కాపాడు నాధుండు లేడంచు, ఏదేని సౌలభ్యమార్గంబు దెల్పంగ ఆ శ్రీహరిన్ వేడె. "ఓ స్వామి! నీకౌను ముల్లోక సంరక్షకా! మార్గమున్ దెల్పుమా" అంచు వేడంగ, తాజెప్పె శ్రీసత్యనారాయణున్ గొల్వ శ్రేష్టంబుగా నొక్క దివ్యవ్రతంబున్ ఇదే తెల్పుచుంటిన్ గదా, నేడు ఓమౌని! ప్రారబ్ధ కర్మంబుచే గల్గు కష్టాలు సౌఖ్యాలు ఆ సత్యదేవున్ మదిన్ దల్చి, "ఓ స్వామి! నే నీవ్రతంబున్ ఇదేజేతు, నాకష్టముల్ దీర్చి నన్నేలు, నాకోర్కెమన్నించు, నే బ్రీతి జేతున్ ప్రభూ! సత్యనారాయణా! నీవ్రతంబున్ ఇదే నేను సంకల్పమున్ జేయుచున్నాను నన్నేలు మాదేవ!" ఈరీతి**



**బ్రార్థించి, మర్నాడు నీవారలన్ బిల్చి నీఇంటికిన్ బ్రాహ్మణున్ బూని రావించి, శ్రేష్టంబుగా పూజగావించి, తీర్థప్రసాదంబులన్ గైకొనంగా, ప్రభుండెంతొ ఆనంద సందోహమున్ బొంది బ్రోచున్, తొలంగించు దారిద్ర్యముల్ పెక్కు దుఃఖంబులన్ వాని శ్రీమంతునిన్ జేయు, సంతోషముల్ గూర్చు, ఈ శ్రేష్ఠమౌ సత్యదేవవ్రతంబెంచి చేయన్ దగున్ మాసమేదైననున్, వర్ణమేదైననున్ జేయగా నోపు, ఏ పిండివంటుండ పన్లేదు, ఆడంబరంబేమి పన్లేదు సంకల్పమున్ జేసి ఆ స్వామి ధ్యాసన్ మదిన్ నిల్పితే జాలు, మీమీ యధాశక్తి జేయంగ మేలౌను పీనాశి కారాదు మీకున్న దంతా వ్యయంబెంచి చేయంగ పన్లేదు, సద్భక్తి, సద్బుద్ధి, సంశిద్ధతే చాలు, శ్రీసత్యనారాయణ స్వామి చిత్రంబునున్ బొంది పూజించితే చాలు, తక్కింది ఆర్భాటమే, ఇందు ఆవంతయైనన్ అబద్ధంబు లేదయ్య, శ్రీ సత్యనారాయణున్ గొల్చినన్ నిత్య సన్మంగళంబుల్ వడిన్ బొందుడీ, కీర్తియున్ గాంచుడీ, చెప్పరే సత్యదేవా నమస్తే నమస్తే నమస్తే, నమస్తే నమః**



ఇది సూతమహాముని శౌనికాది మునులకు జెప్పిన శ్రీస్కాంద పురాణంలోని రేవాఖండమునందలి శ్రీసత్యనారాయణ స్వామి వ్రతకథ యొక్క ప్రథమాధ్యాయం సమాప్తం. టెంకాయ కొట్టి నైవేద్యం పెట్టాలి.

ఓం శ్రీసత్యస్వరూపాయ నమః

రెండవ అధ్యాయం ప్రారంభం

సూతమహాముని శౌనికాది మునులకు ఇట్లు చెప్పు చున్నారు.

**దండకముః**

**శ్రీమంతుడౌ సత్యనారాయణుండెట్లు భక్తాళి బ్రోచున్ ఇదే దెల్పుచుంటిన్ అనన్ జెప్పి సూతుండు శిష్యాళికిన్ జెప్పె పూర్వంబు సద్బ్రాహ్మణుండొక్కడుండెన్ అతండెంతొ దారిద్ర్య తప్తుండు, ఏదారియున్ లేక ముష్టెత్తి జీవించె కష్టాలకోర్వంగ లేకుండె అవ్వాని సద్బుద్ధికిన్ తృప్తుడై స్వామి బ్రోవంగ, ఆ బాపనిన్ జేరె తానొక్క వృద్ధుండుగా నొప్పు**

బాపండయెన్, జేరి ప్రశ్నించె ఎంచేత దుఃఖించుచున్నా వటంచున్, తనాపైన ఆ భూసురుండిట్లనెన్ “దుఃఖితుండన్ సదా నేను దారిద్ర్య తప్తుండ, ఆ బాధ నాకెట్లు దీరున్ ఇదే దెల్పుమా బ్రాహ్మణ శ్రేష్ఠుడా!” యంచు జెప్పంగ, ఓ బ్రాహ్మణా! నీవు శ్రీసత్యనారాయణున్ గొల్చి ముక్తుండవై పెక్కు ఐశ్వర్యముల్ బొందుమీ అంచు అదృశ్యుడయ్యెన్ మదిన్ దల్చి సద్బ్రాహ్మణుండున్ తనిట్లంచువేడెన్, ప్రభూ! సత్యనారాయణా! నేడు నాయాయవారంబునన్ నేను ఆర్జించు విత్తంబుతో నేను ఈ నీవ్రతంబున్ ఇదే జేతు నాపై కృపన్ జూపి దారిద్ర్యమున్ బాపుమా అయ్య ఓభక్త మందార అంచున్ తనే ప్రార్ధనన్ జేసె ఆ పిమ్మటన్ బోయె యాచించ, ఆ సత్యదేవుండు జూపించ కారుణ్యమున్ లబ్ధి పొందెన్ అతండంత ద్రవ్యంబు రెట్టింపుగాపొందె, వెన్వెంటనే సత్యనారాయణస్వామి బూజించె ఆపైన సౌభాగ్యముల్ గాంచె, ఆరీతిగా దొల్లి కాష్టంబులన్ గొట్టి తాదెచ్చి వీధిన్ తెగన్ అమ్మి జీవంబులన్ నిల్పు వాడొక్కడుండెన్ సదా వ్యాకులుండై తనుండంగ,



మధ్యాహ్నవేళాయె తాపంబు హెచ్చయ్యె, దప్పిన్ భరించంగ లేకుండె, జేరెన్ గృహంబొక్కటిన్ అందు విప్రుండు ఒక్కండు భక్తిన్ తనే బంధుమిత్రుల్ని రావించి శ్రీసత్యనారాయణున్ పూజచేసెన్ అటన్, కాష్ఠముల్ దింపి ప్రశ్నించె ఓ భూసురా! తాముచేసే వ్రతంబేమి, చెప్పంగ ధన్యుండనై నేను చేయంగ యోచించెదన్ నన్ను నీవేకదా బ్రోవజాలంగ శక్తుండవౌ, అన్న ఆ విప్రుడున్ తానెరింగించె, సంతుష్టుడైవాడు శ్రీసత్యదేవున్ మహాప్రీతి పూజించి ఆస్వామి కారుణ్యమున్ బొంది దారిద్ర్యమున్ బాసి శ్రేష్ఠుండయెన్ జెప్పి ఓ సత్యదేవా! నమస్తే నమస్తే నమస్తే నమః

ఇది సూతమహాముని శౌనికాది మునులకు చెప్పిన శ్రీస్కాంద పురాణములోని రేవకాండమునందలి శ్రీసత్యనారాయణ స్వామి వ్రతకథయొక్క ద్వితీయాధ్యాయము సమాప్తము. టెంకాయ కొట్టి నైవేద్యం పెట్టాలి.

ఓం శ్రీసత్యస్వరూపాయ నమః



మూడవ అధ్యాయము ప్రారంభము

సూతమహాముని శౌనికాది మునులకు ఇట్లు చెప్పు చున్నారు.

## దండకము:

శ్రీమంతుడౌవాడు వైశ్యుండు ఒక్కండు, సంతానహీనుండు, తాజేరె సద్బ్రాహ్మణుల్జేయు ఆ సత్యదేవ వ్రతంబున్, తనే గాంచి తానేర్చి ఆ పూజ మాహాత్యమున్, తాను చేయందలంచెన్ అదే తాను సంకల్పమున్ జేసె, నర్ధాంగి లీలావతిన్ గూడి, సౌశీల్యురాలైన ఆ ఇంతిపై స్వామియున్ బూని కారుణ్యమున్ దీవెనల్ జేసె ఆ సాధ్వి గర్భంబునున్ దాల్చి పండంటి పాపాయినందించె ఆ బాల తాచంద్రబింబంబు వోలెన్ ప్రవర్ధిల్లె, ఆ వైశ్యుడున్ మాట నిల్బెట్టలేడయ్యె బల్కెన్ తనిట్లంచు, ఈ పాప పెండ్లెంతొ ఆడంబరంబొప్ప గావించి అవ్వేళ ఈపూజ చేసేము నామాట నిక్కంబనన్ జెప్పి ఒప్పించె, ఏళ్ళున్ వడిన్ సాగె ఆ బాల చూస్తుండగానే



తనాయెన్ మనోజ్ఞంపు చావయ్యె, ఆవైశ్యుడున్ తాను ఆనంద సందోహమందంగ కోటీశ్వరుండైన వైశ్యాగ్రణిన్ గొప్ప వ్యాపార దక్షున్ వరున్ దెచ్చె, సంతోషమత్తుండు ఆవైశ్యుడున్, పెళ్ళినాడైన ఆ సత్యదేవున్ మదిన్ దల్వడాయెన్, ఇదిట్లుండ వ్యాపారమున్ జేయ ఆ మామ అల్లుళ్ళు పైకంబుతోనొక్క రాజ్యంబు జేరంగ ఆ సత్యదేవుండు ముక్కోపియై, మీకు కష్టంబగున్ గాక అన్జెప్పి శాపంబిడెన్, అంతనా రాజసౌధంబునందుండి చౌర్యంబు గావించి చోరుండు ఒక్కండు, తాబారి ఆ వైశ్యులన్ జేరి ఆ దివ్యహారంబులన్ పారవైచెన్ వడిన్ తాను మాయంబయెన్, ఇంతలో రాజ్యసైన్యాధినాధుండు జేరెన్ అటన్, వారి బంధించి ఆ రాజు చెంతన్ వడిన్ దెచ్చె ఆ రాజు వారిన్ చెరన్ వేయగా జెప్పె, కన్నీటి పర్యంతమై వేడు వారిన్ కనండొక్కడైనన్ కటా! దైవమే తాను శిక్షింపగానెంచ కాయంగ లేడెవ్వడున్, జెప్ప దుఃఖంబు దెప్పించు చౌర్యంబుచే సర్వమున్ బోయె, మాతాసుతల్ తాము క్షుద్బాధ దీర్పంగ భిక్షాటనంబెత్తి జీవించి వేరేది

మార్గంబు గానంగ లేకుండిరే! తాను లీలావతీదేవి రోగంపు పాలాయె ఏదారిలేకుండె, ఆబాలయున్ బోయె బిక్షాటనంబెత్తగా నొక్క సద్బ్రాహ్మణున్ జేరి యాచించ "ఓబాల! మా ఇంట శ్రీసత్యనారాయణస్వామి పూజించ గాంచంగదే" అన్న, ఆపిల్ల ఆసాంత మాపూజ వీక్షించి తీర్థప్రసాదంబులన్ బొంది, భోంచేసియున్ కొంత గైకొంచుబోయెన్ వడిన్, తల్లి "ఓ పుత్రీ! ఈజాగు దుర్మార్గమౌనీకు తప్పమ్మ! అన్జెప్ప, ఆ బాల కన్నీటి పర్యంతమై" అమ్మ! శంకించకమ్మా! ననున్ "అంచెరిగించె గాథంతయున్, తల్లి తీర్థప్రసాదంబులన్ బొంది" ఓపుత్రి! మీనాన్న నిల్పంగ లేకుండె వాగ్దానమున్, స్వామి కోపించెనేమో కదా! అందుచే నేడు కష్టాలపాలైతిమే నేటికైనన్ కనుల్ విప్పి ప్రార్థించి ఆ స్వామికిన్ మొక్క మేలౌననెన్, అంత వారట్లు జేయంగ, చుట్టాల ప్రేమల్ మరిన్ సానుభూతుల్ కృపల్ గల్గి సేమంబుగా నుండి సేవించిరాస్వామినిన్, వారిగాథిట్లు ఉండంగ ఆ సత్యదేవుండు సద్భక్తలోలుండు ఘోరంబుగా ద్రుగ్గి



కారాగృహంబందు చావెప్పుడా అంచు భీతిల్లు ఆ వైశ్యులన్ బ్రోవ ఆ దేశరాజైన తుంగధ్వజున్ జేరి స్వప్నంబులో జెప్పె "ఓరాజ! ధర్మంబిదా? నీకు, నాభక్తులన్ వైశ్యులన్ మామ అల్లుళ్ళ బంధించి కారాగృహంబందు ఉంచావు, మానావు వారిన్ విచారించ, ఈరీతి న్యాయంబు నేనొప్ప శిక్షింతు, ఐనన్ సదా నీవు నాభక్తుడైనందునన్ నిన్ను మన్నించు చున్నాడ నీవీ క్షణంబే వడిన్ బోయి అవ్వారికిన్ ముక్తి ఇప్పించి, మన్నింపు కోరాలి, ఆపైన నీబొక్కసంబందు కాజేసి నువ్వంచు కొన్నట్టి పైకంబు రెండింతలన్ జేసి, మర్యాదలన్ జేసి నౌకన్ నువిప్పించి పంపించు, లేకున్న నీఅంతమున్ జూతు జాగ్రత్త! ఆమాటకారాజు నిద్రన్ విసర్జించి మన్నింపులన్ వేడి, మర్నాడు ఆస్వామి ఆజ్ఞన్ తలన్ దాల్చి ఆ వైశ్యులన్ బిల్చి, సన్మానముల్ జేసి రెట్టింపు ద్రవ్యంబు మాణిక్యముల్ రత్నముల్ తాను నౌకన్ అమర్చెన్, తనాపిమ్మటన్ స్వామి నర్చించె నన్నేలు స్వామీ! నమస్తే నమస్తే నమస్తే నమః

ఇది సూతమహాముని శౌనికాది మునులకు చెప్పిన



శ్రీస్కందపురాణములోని రేవాఖండమునందలి శ్రీసత్యనారాయణ స్వామి వ్రతకథయొక్క తృతీయ అధ్యాయము సంపూర్ణము. టెంకాయ కొట్టి నైవేద్యం పెట్టాలి.

ఓం శ్రీ సత్యస్వరూపాయనమః

చతుర్ధాధ్యాయము ప్రారంభం

సూతమహాముని శౌనికాది మునులకు ఇట్లు చెప్పు చున్నారు.

## దండకము:

శ్రీసత్యనారాయణున్ గొల్వ కష్టాలు ఈడేరు, కల్గున్ సిరుల్ కీర్తియున్ గల్గు, ఆ నాడు సాధుండనేవైశ్యునిన్ వాని జామాతనున్ తాను మన్నించి, రెట్టింపు విత్తంబు నిప్పించె ఆ సత్యదేవుండు, ఆరాజుచే తాను మాణిక్యముల్ రత్నముల్ నింపి నావన్ తగన్ యెక్కి వారిర్వురున్, స్వగృహంబున్ వడిన్ జేర సిద్ధంబుగావించ, ఆ



సత్యదేవుండు వారిద్దరిన్ జేరి సన్యాసి రూపంబునన్ ఇట్లు ప్రశ్నించె "ఓవైశ్యులారా! ఇదేమో ఎరింగింపుడీ, నావలో మీరు గొంపోవుచున్నట్టిదేమో" అనన్ నవ్వి ఏమోయి నీకెందుకీ సంగతుల్ ఐననున్ చెప్పుచున్నాము, ఈనావలో మేము ఆకుల్ లతల్ కొమ్మలన్ గొంచుపోయేము, శ్రీసత్యనారాయణుండంత చల్లంగ తాబల్కె "అట్లేయగున్" మెల్లిగా బోయి వృక్షంపు ఛాయన్ స్థిరంబుండి మౌనంబుగా తాపసై యుండ, వెన్వెంటనే తెప్ప తేల్తేలిపోయెన్ ధనంబంత మాయంబయెన్, ఉండె ఆకుల్ లతల్, మామ మూర్ఛిల్లె, ఆ అల్లుడున్ బొర్లి రోదించె ఆపిమ్మటన్ జెప్పె "ఓ మామ! సన్యాసి దివ్యప్రభావంబు నున్నట్టి శ్రేష్టుండు", అన్జెప్పి అచ్చోట గాలించి సన్యాసినిన్ గాంచి, కాళ్ళంబడెన్ యేడ్చి "నీవెవ్వరో తెల్వ మాకెట్లు సాధ్యంబు నీబిడ్డలంబంచు మమ్మెంచి మన్నించి నీసత్కృపన్ జూపి కాపాడుమా పాహి!" ఈరీతి వారట్లు ఏడ్వంగ ఆ స్వామి కారుణ్యమూర్తౌటచే జేవారి మన్నించి మాయంబు యైనట్టి భాగ్యంబునిప్పించి మాయంబయెన్, దాను వారిర్వురున్

నౌక సాయంబునన్ జేరి ఆ పట్టణం, బొక్క వార్తాహరున్ వారి రాకన్ ఎరింగింపగానంప, ఆతండు లీలావతిన్ జూచి "ఓయమ్మ! నీభర్తయున్ నీదు అల్లుండు వచ్చేరు, రమ్మంచు నున్నారనన్ తల్లి ఆ పుత్రినిన్ జూచి రమ్మన్నదాయెన్, దురదృష్టమున్జేసి ఆ బాల భర్తన్ వడిన్ జేర, ఆ సత్యదేవప్రసాదంబు జేకొంట మానేసి, తాబోయె శీఘ్రంబుగా, దాన ఆస్వామి కోపించి శాపంబిడెన్, అంత ఆబాలచూస్తుండగా కళ్ళముందే పతిన్ గోలుపోయెన్గదా! వాని నౌకక్కడే నీట మాయంబయెన్ బాల వైధవ్య భారంబునన్ యేడ్చె, సంసిద్ధురాలాయె ప్రాణంబులన్ వీడ, మాతాపితల్ జూచి కన్నీరు మున్నీరుగానేడ్వ, ఆకాశ వాణిట్లు జెప్పెన్ "అరే! మీరు ఎన్నైన నేర్వంగ లేకుంటిరే! ఈమె తాజేసి, శ్రీసత్యనారాయణస్వామి పూజన్ తుదిన్ తీర్థమున్ వీడె, స్వామి ప్రసాదంబు వీడెన్, తనంచేత శిక్షార్హురాలాయె ఈతీరుగా, కాన ఈబాల వెన్వెంటనే బోయి తీర్థప్రసాదంబులన్ బొంది రానోపు అన్జెప్ప ఆ తీరుగా జేసి, స్వామికృపన్ బొంది, వైధవ్యమున్ బాసె



ఆపైన ఆసాధువున్ యెన్నడేనిన్ వ్రతంబున్ మదిన్ భక్తిజొప్పించి తాజేసె జామాతతో, పుత్రితో, పత్నితో బంధువర్గంబుతో, హెచ్చురీతిన్ సుఖంబుండెగా మెచ్చు రీతిన్ ప్రసిద్ధుండు తానయ్యె పూజించె నీరీతి "హే!సత్యదేవా కృపన్ జూడు, మన్నించి మా తప్పులన్ గాచి నీప్రేమలన్ జూపి కాపాడుమా భక్తమందార! సద్బుద్ధి సత్యవ్రతంబున్ సదా మేము పాటించు శక్తీయవే మమ్ము కాపాడుమా నీకిదే మా నమస్తే నమస్తే నమస్తే నమః"

ఇది సూతమహాముని శౌనికాది మునులకు చెప్పిన శ్రీస్కాందపురాణములోని, రేవా ఖండమునందలి శ్రీసత్యనారాయణ స్వామి వ్రతకథయెుక్క చతుర్థాధ్యాయము సమాప్తము. టెంకాయ కొట్టి నైవేద్యము పెట్టాలి.

ఓం శ్రీసత్యస్వరూపాయనమః

పంచమాధ్యాయము ప్రారంభము



సూతమహాముని శౌనికాది మునులకు ఇట్లు చెప్పు చున్నారు.

## దండకము:

శ్రీసత్యదేవు ప్రభావంబు తానేర్చె తుంగధ్వజుండన్న రాజేంద్రుడున్ తొల్లి, రాజ్యంబు పాలించె పుత్రుల్ శతంబైరి, ఆ రాజుకున్ మిక్కుటంబాయె సంపత్తి, వీర్యంబు, తేజంబులున్, మేటి సైన్యంబనంతంబు, గర్వంబు మెండయ్యె, ఆ రాజు వేటాడబోవంగ అశ్వంబు డస్సెన్ విరామంబుకై చెట్టు నీడన్ వడిన్ జేరె, అల్లంతలో గొల్లవాంద్రక్కడన్ జేరి శ్రీసత్యదేవవ్రతంబున్ కడున్ భక్తి తామాచరించంగ, ఆ రాజు గర్వాంధుడై పట్టనట్లుండె, వారావ్రతంబైన వెన్వెంటనే తాము తీర్థప్రసాదంబులన్ దెచ్చి, గొమ్మంచు నీయంగ "ఓరీ! కనుల్నెత్తికెక్కాయ? మీరాజునౌ నాకు శుభ్రంబనే మాటనేర్వంగలేనట్టి మీ ఈ ప్రసాదంబు నాకేల? పోపొందు" అన్దిట్టగా వారు కన్నీటి



పర్యంతమై, తామె తీర్థప్రసాదంబులన్ బొంది అచ్చోటు వీడంగ, ఆరాజు రాజ్యంబుకున్ బోయె, అచ్చోట తాగాంచె ఘోరంబు, కోశాగృహంబందు విత్తంబు మాయంబయెన్, సస్య బంగారముల్ బోయె, సంతానమున్ జచ్చె, సైన్యంబు చేదోడు కాకుండె నారాజు వెన్వెంటనే దాని గుర్తించి, శ్రీసత్యదేవుండు శాపంబిడెన్ అంచు గుర్తించె వెన్వెంటనే, తాను ప్రార్థించె "ఓసత్యనారాయణా! మూర్ఖుడన్ నీవు మన్నించి నాతప్పులన్ గాచి అజ్ఞానమున్ బాపి, అందించు నీచేయి, లేకున్న నాబోటి మూఢాళికిన్ ముక్తి లేదయ్య, ఓ భక్తమందార! ఓ సత్యరూపా! మహానంద సంధాయకా! నేను వెన్వెంటనే బోయి ఆ గొల్లలన్ దెచ్చి, శోభాయమానంబుగా నీవ్రతంబున్ ఇదే జేతు, తీర్థప్రసాదంబులన్ బొంది, నీకాళ్ళకున్ మ్రొక్కెదన్ దేవదేవా! ప్రియంబెంతొ చేకూర్చుమా, అంచు వేడెన్ విచిత్రంబుగా అన్నిచేకూరె, పుత్రుల్ పునర్జీవితుల్ కాగ, సంపత్తియున్ గాంచె, ఆరాజు వెన్వెంటనే సత్యదేవవ్రతంబాచరించెన్, అదే తీరుగా అన్ని

**మాసంబులన్ జేసె, దీనాళికిన్ బెట్టె, ధర్మంబులన్ నిల్పె, సత్యంబు జెప్పె విధంబందు ఎవ్వారినైనన్ నియంత్రించె సత్యవ్రతంబందు తానుండె, అంత్యంబునన్ మోక్షమున్ బొందె ధ్యానించి, "ఓసత్యనారాయణా! దీన రక్షామణీ! నిత్యసత్యప్రియా! నీకిదేనా నమస్తే నమస్తే నమస్తే నమః"**

ఇది సూతమహాముని శౌనికాదిప్రియ శిష్యులకు మునులకు చెప్పిన శ్రీస్కాంద పురాణంలోని రేవాఖండమునందుగల శ్రీసత్యనారాయణ వ్రతకథ ఆరవ అధ్యాయముతో బాటు కథ అంతయూ సమాప్తము. టెంకాయ కొట్టి నైవేద్యము పెట్టాలి. మంత్రపుష్పం చదివి మహానైవేద్యం పెట్టాలి.



# మంత్రపుష్పమ్

ధాతా పురస్తాద్యముదాజహార
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః
తమేవం విద్వానమృత ఇహ భవతి,
నాన్యః పంథా అయనాయ విద్యతే.
ఓం సహస్ర శీర్ షం దేవం విశ్వాక్షం విశ్వ శంభువం,
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదం
విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిం.
విశ్వమేవేదం పురుషస్త ద్విశ్వముపజీవతి,
పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతం
నారాయణం మహాజ్ఞేయం విశ్వానత్మానం పరాయణం
నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః
నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః
నారాయణపరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః
యచ్చకించిజ్జగ త్సర్వం దృశ్యతే శ్రూయతే2పివా
అంతర్బహిశ్చ త త్సర్వం వ్యాప్య నారాయణ స్థితః



అనంతమవ్యయం కవిగ్ం సముద్రేంతం విశ్వశంభువం
పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖం.
అధోనిష్ట్యా వితస్యాన్తే నాభ్యాముపరి తిష్ఠతి
జ్వాలమాలా కులం భాతి విశ్వస్యాయతనం మహత్.
సన్తతగ్ం శిలాభిస్తు లంబత్యాకోశ సన్నిభం
తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితం
తస్యమధ్యే మహానగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః
సోగ్రభు గ్విభజ న్తిష్ఠ న్నాహార మజరః కవిః
తిర్యగూర్ధ్వమధశ్శాయీ రశ్మయస్తస్య సంతతా.
సంతాపయతి స్వం దేహ మాపాదతలమస్తకః
తస్యమధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః
నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా,
నీవారశూకవ త్తన్వీపీతా భాస్వత్యణూపమా,
తస్యాశిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః
స బ్రహ్మ స శివ స్సహరి స్సేంద్ర స్సోక్షరః పరమః స్వరాట్.
రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే
నమో వయం వై శ్రవణాయ కుర్మహే



స మే కామా న్కామకామాయ మహ్యం
కామేశ్వరో వైశ్రవణో దదాతు.
కుబేరాయవైశ్రవణాయ మహారాజాయ నమః
తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః,
దివీచ చక్షురాతతం,
తద్విప్రాసో విపన్యవో జాగృవాంస స్సమింధతే
విష్ణోర్యత్పరమం పదమ్
శ్రీ సత్యనారాయణ స్వామినే నమః
సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి.
(అని మంత్రపుష్పము సమర్పించి లేచి నిలబడి ముకుళిత హస్తులై)
యానికానిచ పాపాన్జిన్మాంతరకృతాని చ,
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే.
పాపోహం పాప కర్మాహం పాపాత్మా పాప సంభవః
త్రాహి మాం కృపయా దేవ శరణా గతవత్సల
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మా త్కారుణ్యభావేన రక్ష రక్ష జనార్దన
ప్రదక్షిణ కరిష్యామి సర్వభ్రమ నివారణం

సంసారసాగరా న్మాం త్వ ముద్ధరస్వ మహాప్రభో
శ్రీసత్యనారాయణ స్వామినే నమః
ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి
ఛత్రం సమర్పయామి
గీతం శ్రావయామి,
నృత్యం దర్శయామి
నాట్యం సమర్పయామి
సమస్తరాజోపచారాన్ సమర్పయామి.

## నైవేద్యమ్

చంద్రమా మనసో జాతః చక్షోస్సూర్యో అజాయత
ముఖా దింద్ర శ్చాగ్నిశ్చ, ప్రాణాద్వాయు రజాయత
శ్లో॥
సౌవర్ణస్థాలిమధ్యే మణిగణఖచితే గోఘృతాక్తాన్
సుపక్వాన్ భక్ష్యాన్



భోజ్యాంశ్చ లేహ్యా సపరిమితరసాన్ చోష్య మన్నం
నిధాయ, నానాశాకై
రుపేతం దధిమధు సగుడ క్షీర పానీయయుక్తం
తాంబూలం చాపి విష్ణోః ప్రతిదివస మహం
మానసే కల్పయామి
రాజాన్నం సూపసంయుక్తం శాకచోష్యసమన్వితం,
ఘృత భక్ష్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతామ్.
ఓం భూ ర్భువస్సువః ఓం త త్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి,
ధియో యో నః ప్రచోద యాత్ సత్యం త్వర్తేన
పరిషించామి, అమృత
మస్తు, అమృతోపస్తరణ మసి, ఓం ప్రాణాయ స్వాహా,
ఓం అపానాయ
స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా,
ఓం సమానాయ
స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా,



శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, మహా నైవేద్యం
సమర్పయామి,
అమృతాపిధాన మసి, ఉత్తరాపోశనం సమర్పయామి,
హస్తౌప్రక్షాళయామి,
పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి.

ఓం సత్యరూపాయనమః
సర్వం సన్మంగళానిభవంతు



